## భీములవారిపాలెం పడవ రేవు సందర్శన



తడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త
ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. అందులో భాగంగా మంగళవారం బీవీ పాలెం పడవ రేవును పరిశీలించి బీవీ పాలెం వద్ద ఉన్న టూరిజం హోటల్ పరిశీలించారు. పడవ మార్గంలో ఇరకం దీనిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక అధికారి జనార్ధన్ రెడ్డి, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, పర్యాటక టూరిజం డి ఇ శ్రీనివాసులు రెడ్డి, తడ మండల తహసిల్దార్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ ఎస్సై కొండప్ప నాయుడు ఇరకం దీవిని సందర్శించారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## భక్తిప్రపత్తులతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల, డిసెంబర్ 23(ప్రభాతవార్త)ప్రతినిధి:
వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఆలయంలోపల బంగారువాకిలి నుండి సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు.

### నేడు నింగిలోకి

## బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహం



సూళ్లూరుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త
ఇస్రో మరో మైలురాయిని అధిగమించేందుకు సిద్ధమవుతోంది. ఇస్రో బాహుబలిగా పేరొందిన ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన వాణిజ్య ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2 ఈ నెల 24న శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఉదయం 8 గంటల 54 నిమిషాలకు నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి తుది పరీక్షలు నిర్వహించి ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. 24 గంటల అనంతరం బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రయోగం జరగనుంది. మూడు దశల్లో జరిగే ఈ ప్రయోగం ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ 527 కిలోమీటర్లు ప్రయాణించి 15 నిమిషాల 7 సెకన్లలో బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో సిఐఎస్ఎఫ్ దళాలు, పోలీసులు సంయుక్తంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుమతి తీసుకున్న సందర్శకులు విజిటర్స్ గ్యాలరీ నుంచి ప్రయోగాన్ని వీక్షించేందుకు అవకాశం కల్పించారు. ఈ ప్రయోగం విజయవంతమైతే ఇస్రో భారీ ఉపగ్రహాలను సైతం కక్ష్యలోకి ప్రవేశపెట్టగల సామర్థ్యం ఉన్న సంస్థగా ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటుంది.

# 30,31 జనవరి 1 టోకెన్లు లేకున్నా కొండకు రండి...దర్శనాలుండవు

### -అసత్యప్రచారాలు నమ్మొద్దంటూ చైర్మన్ నాయుడు విజ్ఞప్తి



తిరుమల, డిసెంబర్ 23(ప్రభాతవార్త)ప్రతినిధి:
శ్రీవారి ఆలయంలో పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్యప్రచారాలను భక్తులు నమ్మవద్దని, దర్శన టోకెన్లు లేకుంటే తొలి మూడురోజులు దర్శనాలు ఉండవనే స్పష్టంగా చెబుతున్నామని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ప్రకటించారు. అయితే దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేని భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించలేమని తేల్చిచెప్పారు. టోకెన్ లేని భక్తులకు తిరుమలకు అనుమతిలేదంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. భక్తులను తిరుమలకు రావద్దని చెప్పడంలేదని, ఆ అధికారం ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. టోకెన్‌లేని భక్తులకు దర్శనాలు లేకపోవడంతో ఇబ్బందిపడే అవకాశం ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 30,31, జనవరి 1న మూడురోజులు ఎలాంటి టోకెన్లు లేని భక్తులు తిరుమలకొండకు వచ్చినా దర్శనాలు కల్పించలేమని, ఆలయం లోపలకు అనుమతించడం కుదరని నాయుడు వెల్లడించారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తులను అనుమతించే విషయం, ఏర్పాట్లు, వదంతులుపై మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకున్న చర్యలు, పటిష్టమైన విధానం అమలు, ఏర్పాట్లుపై వివరించారు. తిరుపతిలోని ముఖ్య ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బ్రాడ్‌కాస్టింగ్, టిటిడి సామాజిక మాధ్యమాలు, ఎస్వీబిసి, ఇతర మాధ్యమాలద్వారా మరింతగా అవగాహన కల్పిస్తామని చైర్మన్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి సిపిఆర్‌ఓ డాక్టర్‌తలారి రవి, పిఆర్‌ఓ నీలిమ పాల్గొన్నారు.

# భక్తులందరికి సంతృప్తికర దర్శనం

### రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్



కాణిపాకం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్ ఆలయ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కాణిపాకం దేవస్థానంలో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ చైర్మన్ మణినాయుడు, ఈఓ కె. పెంచల కిషోర్, ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈమేరకు ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులందరికి సంతృప్తికర దర్శనం కల్పించాలని సూచించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం అమలు చేస్తున్న ఆన్‌లైన్ సేవలను దేవస్థానంలో విస్తృత పరచాలని, పేపర్ లెస్ ఈఆఫీస్‌ను నిర్వహించాలని సూచించారు. అలాగే దేవస్థానంలో అర్హులైన అర్చకులకు ప్రమోషన్‌లు కల్పించాలని ఆలయ అధికారులను హరిజవహర్‌లాల్ ఆదేశించారు. అలాగే దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధ కార్యక్రమాలపై ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు రవీంద్రబాబు, ప్రసాద్ ధనపాల్, ధనుంజయ, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్ మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో చైర్మన్ మణినాయుడు, ఈఓ కె. పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

### గణనాధుని సన్నిధిలో

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:



భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్ మంగళవారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెంటెంట్ కోదండపాణి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీదర్‌నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్లోబల్ క్వాంటమ్ లీడర్లుగా ఎదగాలి

### సి ఎం నారా చంద్రబాబు నాయుడు



తిరుపతి విద్య, డిసెంబర్ 23 ప్రభాత వార్త
ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వైజర్ (డీప్ టెక్, ఎఐ, క్వాంటం) కోర్సులలో చేరిన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఆన్లైన్ కార్యక్రమం తిరుపతిలోని ఎస్వియులో మంగళవారం విజయవంతంగా జరిగింది. యస్వీయూ అనుబంధ కళాశాలల నుండి దాదాపు 450 మంది విద్యార్థులు వైజర్ కార్యక్రమంలో చేరారు. ఈ కార్యక్రమంలోపెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యక్ష సంభాషణను వీక్షించారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ,ఇతర సరిహద్దు సాంకేతిక పరిజ్ఞానాలకు ప్రపంచ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఉంచడం కోసం దిశా నిర్దేశం చేశారు. క్వాంటం సైన్స్ ,డీప్‌టెక్ ఆవిష్కరణలు పాలన, పరిశ్రమ, ఆరోగ్య సంరక్షణ, సైబర్ భద్రత వంటి జాతీయ అభివృద్ధి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు ఎస్ వి యూ ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు ఆన్‌లైన్ మోడ్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరయ్యా రు. రెక్టార్ ఆచార్య సిహెచ్. అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు హాజరయ్యారు. ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య జి. శ్రీనివాసులు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాల అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సేవల సంగతి భక్తులకు అందుబాటులో ఉండాలి

### ప్రిన్సిపల్ కార్యదర్శి దిశ దేశ నిర్దేశం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త
రాష్ట్రంలోని ప్రసిద్ది చెందిన దేవాలయాల్లో శ్రీకాళహస్తి ఒకటని అయితే ఇక్కడ పరిపాలన బాగున్నట్లు మంచి పేరుందని అయితే ఇక్కడ అందించేసేవలకు సంబంధించి అంశాలు భక్తులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ సూచించారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా ఆలయంలోని పలు సేవలు, కౌంటర్లను పరిశీలించారు. ఆలయంలోని అణువణువు ఆయన పరిశీలించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో మమేకమయ్యారు. ఇక్కడ అందిస్తున్న సేవలు, సిబ్బంది వ్యవహార తీరును ఆయన భక్తులతో ప్రత్యేక్షంగా చర్చించారు. భక్తుల నుంచి వచ్చిన సమాచారాన్ని ఆయన తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా రూ.1.4కోట్లతో నిర్మిస్తున్న ఒకే వేదికలో 8కౌంటర్లను పరిశీలించారు. ఇన్‌చార్జి ఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఇఓ బాపిరెడ్డిలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం త్రినేత్ర అతిధి గృహం ఎదురుగా ప్రారంభించిన కౌంటర్లను పరిశీలించారు. ఇక్కడ ప్రసాదం, అన్ని సేవలు, కౌంటర్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

'మన మిత్ర వాట్సప్'ను భక్తుల మనస్సులో జొప్పించాలి!



స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న ఇఓ బాపిరెడ్డి

ఈ సందర్భంగా ఆలయంలోని సమావేశం భవనంలో ఆయన అధికారులు, అర్చకులు, సిబ్బందితో హరిజవహర్ లాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేస్తూ దేవాదాయశాఖ కొత్తగా రూపొందించి అమలు చేస్తున్న 'మన మిత్ర' వాట్సాప్‌ను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. నెంబర్ 9552300009 ప్రతి ఒక్కరి మదిలో ఉండాలని సూచించారు. సమావేశంలో ఇఓ బాపిరెడ్డి, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఇఇ శ్రీనివాసులురెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి దర్శనం:

శ్రీకాళహస్తికి వచ్చిన ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్దకు రాగా ఆలయ మర్యాదలతో వేదపండితుల వేదమంత్రాలతో ఇఓ బాపిరెడ్డి, ఎఇఓ మోహన్, విద్యాసాగర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనాలకు ఆయన సామాన్యభక్తుని వలె క్యూలైన్లలో వెళ్ళారు. అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఏర్పాట్లను ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎఇఓలు మోహన్, హేమామాలిని, లోకేష్‌బాబు, పర్యవేక్షకులు నాగభూషణంయాదవ్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు సుదర్శనం నాయుడు, వెంకటస్వామి తదితరులు పర్యవేక్షించారు.

## కోటలో బంద్ ప్రశాంతం

కోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలంటూ మంగళవారం కోట, వాకాడు, చిట్టమూరు మండలాల జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు కోట, విద్యానగర్ ప్రాంతాల్లో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్‌ను జెఎసి కన్వీనర్ జనార్ధనం, జెమ్మి ప్రసాద్, మీజూరు మాధవ్, మీజూరు మల్లికార్జునలు పర్యవేక్షించారు. దుకాణాలను మూయించారు. పలువురు దుకాణదారులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసేశారు. అయితే జెఎసి నాయకులు వెళ్లిపోగానే కొంతమంది దుకాణాలు తెరిచి వ్యాపారాలు చేసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను మూసివేశారు. ముమ్మడి సుబ్బయ్య, పాల మల్లికార్జున్, పనబాక హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తి

### భక్తుల ప్రాణాలను కాపాడిన వైనం



శ్రీకాళహస్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి భక్తకన్నప్ప వెంతెనపై ఓ టూరిస్టు బస్సు అదుపు తప్పింది. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో 41 మంది ప్రాణాలను కాపడినాడు. మంగళవారం శబరిమలై నుంచి శ్రీకాళహస్తిలోని స్వామి వారి దర్శనానికి మధ్యాహ్నం చేరుకున్నారు. అయితే ఇక్కడకు రావటంతో బస్సు బ్రేక్ ఫెయిల్ అయ్యింది. ఇది గమనించిన డ్రైవర్ సమయ స్ఫూర్తితో వ్యవహరించారు. సరాసరి వెళ్ళగా ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టాలి. బస్సు ఆగే పరిస్థితి లేదు. అంతేకాక ఏం జరుగుతుందో రోడ్డుమీద వెళ్లె వారి మీదుగా దూసుకుపోవచ్చు. ఈ పరిస్థితిని అంచనా వేసుకున్న డ్రైవర్ వెంటనే పక్కన ఉన్న వాకింగ్ ట్రాక్‌ను ఢీకొట్టి పేరాపిట్ వాల్‌కు మోటించారు. దాంతో బస్సు ఆగిపోయింది. కెవిఆర్ ట్రావెల్ బస్సు ఈ నెల 17న ప్రకాశం జిల్లా దర్శి నుంచి 41 మంది భక్తులతో అయ్యప్పదర్శనానికి బయలుదేరారు. అయ్యప్ప దర్శనం చేసుకున్న వారు తిరుగుపయనమయ్యారు. రాత్రికి గమ్యం చేరుకుంటారు. అయితే శ్రీకాళహస్తికి రాగా ఆలయ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. దాంతో భక్తులు డ్రైవర్ సమయస్ఫూర్తిని మెచ్చుకుంటూ అభినందించారు. ఆ సమయంలో డ్రైవర్ లక్ష్మీకోటేశ్వరరావు బస్సును నడుపుతున్నట్లు తెలిసింది. ఆయన బస్సుకు బ్రేక్ ఫెయిల్ అయ్యిందని అందుకే డివైడర్‌కు ఢీకొట్టి ఆపాల్సి వచ్చిందన్నారు. ట్రాఫిక్ పోలీసులు ఎఎస్ఐ గోవిందు, వెంకటరెడ్డిలు ట్రాఫిక్‌ను నియంత్రించటంలో సహకరించారు.

# చిన్న జాగ్రత్త... పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుంది..

### పోలీసులకు రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు, బ్రీత్ అనలైజర్ల పంపిణీ.... ..మంత్రులు వంగలపూడి, ఆనం, అనగాని స్పష్టి కరణ..



.రేణిగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త.
.రేణిగుంట విమానాశ్రయ ప్రాంగణంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని ప్రసాద్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తిరుపతి జిల్లా పోలీసులకు మంగళవారం 25 రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలు, 36 అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బ్రీత్ ఎనలైజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. అందుకోసం వివిధ రకాల ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. గత ఏడాది జిల్లాలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. 1300 మంది క్షతగాత్రులు అయ్యారని 500 మంది పైగా ప్రాణాలు కోల్పోయినట్టు వెల్లడించారు. ప్రమాదాలపై అధ్యయనం జరిగిందన్నారు. పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్, అడిషనల్ ఎస్పీలు రవి మనోహరా చారి, నాగభూషణం, శ్రీనివాసరావు, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, ప్రాంతీయ రవాణా శాఖ అధికారి మురళీమోహన్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాశ్ రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జనసేనలో భగ్గుమన్న కులం చిచ్చు

తిరుపతి, డిసెంబర్ 23 ప్రభాతవార్త
పార్టీలో అందరూ సమానమేనని, కలసి పనిచేయాలని జనసేనాని, డిసిఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేసినా పార్టీలో కొందరు వైసిపి నేతలతో కలసి సొంత పార్టీ నేతలని కించ పరిచ్చేలా మాటల యుద్ధం కొనసాగిస్తున్నారు. ఇందుకు ఇటీవల ఏకంగా డిసిఎంపై వైసిపి మార్ఫింగ్ ఫోటోలతో తప్పుడు ప్రచారాలు చేశారు. దీనిపై తిరుపతి ఇంచార్జ్ నేత కిరణ్ రాయల్ ఏకంగా పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. ఇంత టీతో సద్దు మణిగింది అనుకున్నా మంగళవారం ఓ నాయకుడు తిరుపతిలో ఇచ్చిన గెట్ టు గేదర్‌కు జనసేన సామాజిక వర్గం నేతలు హాజరయ్యారు. నగర కమిటీ నేత కొందరు వైసిపి వాళ్లను వెంట బెట్టుకుని అక్కడ కు వెళ్ళాడు. అప్పటికే అక్కడ ఉన్న జనసేన నేతల్ని సామాజిక వర్గం కులం పేరుతో పత్రికల్లో రాయలేని భాషతో మాట్లాడటం రెచ్చ కొట్టేలా మారింది. అక్కడే ఉన్న ఇద్దరు సీనియర్ నేతలు కూడా నగర నేత తీరు పై ఆగ్రహం వెలిబుచ్చారని సమాచారం.

## రోగులకు నాణ్యమైన వైద్యం

### - సిఎంసి వైద్యశాలతో పిపిపి అవగాహన ఒప్పందం



చిత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:
రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం సిఎంసి వేలూరు చిత్తూరు క్యాంపస్ మధ్య పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్(పిపిపి) విధానంలో అవగాహన ఒప్పందంను ప్రభుత్వం తరపున కలెక్టర్ సుమిత్‌కుమార్ వేలూరు సిఎంసి ఆసుపత్రి తరపున డైరెక్టర్ డాక్టర్ విక్రమ్ మాథ్యూస్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం మిట్టూరు వార్డులోని పాత ప్రసూతి కేంద్రంలో సిఎంసి చిత్తూరు క్యాంపస్ వైద్యులను నియమించి అవుట్ పేషంట్ చికిత్సలు, వైద్య సలహాలు, చికిత్స సమన్వయ సేవలను అందించనుంది. అలాగే పట్టణ పరిసరాల్లోని సేవల లేమితో బాధపడుతున్న స్లమ్ ప్రాంతాలు చేరుకోవడం కష్టమైన ప్రాంతాలకు మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా వైద్య సేవలను విస్తరించనుంది. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక వైద్య సేవల ప్రమాణాలను పెంపొందించేందుకు ఇది ఒక నూతన ముందడుగు అని పేర్కొన్నారు. సిఎంసి డైరెక్టర్ డాక్టర్ విక్రమ్ మాథ్యూస్ మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య సేవలు అందించడమే సిఎంసి ఆసుపత్రి ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, సిఎంసి చిత్తూరు క్యాంపస్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ జకారియా, మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ ఐ.రాజేష్, కమ్యూనిటీ మెడికల్ విభాగాధిపతి డాక్టర్ డోరోథిలాల్, ఐసిఎంఆర్ ప్రాజెక్ట్ సైంటిస్ట్ డాక్టర్ లోకేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విన్ తదితరులు హాజరయ్యారు.

## సంస్కృత వర్శిటీలో భారతీయ విజ్ఞాన సమ్మేళనం

తిరుపతి విద్య, డిసెంబర్ 23 ప్రభాత వార్త
సమగ్రవికాసానికి భారతీయ చింతన అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చే 1250 మంది ప్రతినిధులతో భారతీయ విజ్ఞాన సమ్మేళనం వైభవంగా జరుగనుంది. డిసెంబర్ 26 వ తేదీన జరగనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి, ప్రధానవక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సర్ సంఘచాలక్ పరమ పూజనీయ మోహన్ భగవత్ జీ రానున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విశిష్ట, గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డా. జితేంద్ర సింగ్, ఎన్ఎస్ఎ బోర్డు సభ్యులు , డిఆర్‌డిఓ పూర్వ చైర్మన్ డా. సతీశ్ రెడ్డి, సిఎస్ఐఆర్ పూర్వ డైరెక్టర్ జనరల్ డా. శేఖర్ మాండే , జాతీయ సంస్కృత వర్శిటీ ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి రానున్నారు.

## గణనాధుని దర్శించుకున్న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



**కాణిపాకం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** త్రిపుర రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్. రామ చంద్రరావు మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యా దలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కార్యకర్తలకు ఎమ్మెల్యే సెల్‌ఫోన్లు పంపిణీ



**పలమనేరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పలమనేరు మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడి కార్య కర్తలకు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాకరంగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడి కార్యకర్తలకు సెల్‌ఫోన్లు పంపిణీ చేస్తోందని తెలి పారు. ఇందులో భాగంగా పలమనేరు నియోజకవర్గం లోనూ దాదాపు 220 మందికి ఈ సెల్‌ఫోన్లు అందజేస్తున్నామని వివరించారు. దీని వల్ల అంగన్‌వాడి కార్యకర్తలు ప్రభుత్వ పథకాలు త్వరగా ప్రజలుకు చేరువ చేయడానికి అనూకూలంగా వుంటుందని తెలిపారు. ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్‌వైజర్లు, టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలకరింపులు - పరామర్శలు - ఓదార్పులు



**కల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త** పులిచర్ల మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో చనిపోయిన వారిని పలకరింపులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవానికి ఓదార్పులు, గృహప్రవేశములు, కొత్తగా పెళ్లిలు చేసుకున్న వారిని పలకరింపులు జరిగాయి. అన్ని గ్రామాల్లో మాజీ మంత్రి పుంగనూరు శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామిచంద్రారెడ్డి అన్ని గ్రామాలలో స్వయంగా పర్యటించారు. అన్ని గ్రామాలలో బాణాసంచాలు, మంగళహారతులు గనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయచంద్రారెడ్డి, ఈశ్వర రెడ్డి, రాజా రెడ్డి, అమరనాథ రెడ్డి, భారతి, రేకేష్ రాఘవరెడ్డి, చక్రవర్తి రెడ్డి, విక్రమ్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి పై విస్తృత అవగాహన సదస్సు



సదుం డిసెంబర్.23 ప్రభాతవార్త సదుం పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు గంజాయి వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్షావలి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, సామాజికమానసిక శారీరక సమస్యలు తెచ్చిపెడతాయని తెలియజేశారు. మాదకద్రవ్యాల నివారణకు పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈగల్ టీం ఏర్పాటు చేయడమైనది, ఈ బృందం డ్రగ్ ముఠాలకు వ్యతిరేకంగా నిరంతరం నిఘా కొనసాగిస్తుందన్నారు. మీ పిల్లలపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచనలు చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రజల సహకారం కూడా అవసరమని ఏదైనా మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారులకు గానీ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని మీ వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. ఉపాధ్యాయులు సరోజమ్మ, మహిళా పోలీసులు భారతి,ఆసియా సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణకాళి ఆలయ అభివృద్ధికి విరాళం:



**శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలోని వేడాం వద్ద వెలసిన అతి పురాతనమైన దక్షిణకాళి మాతా ఆలయాభివృద్ధికి భక్తులు విరివిగా విరా ళాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యం లో మంగళవారం లూథి యానాకు చెందిన స్వేగర్ కార్పొరేషన్ సిఇఓ ఆర్యమన్‌వర్మ కుటుంబసభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి అభిషేకాలు జరిపించారు. తరువాత ఈ వాతావరణం భక్తుల తాకిడి గుర్తించిన ఆర్యమన్ ఆలయాభివృద్ధికి రూ.2.5లక్షలు విరాళం అందించారు. వారిని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి రప్పించారు. ఆర్యమన్‌తో పాటు అన్షజైన్, నిపున్ కన్నా,అభిషేక్ గారాని ఉన్నారు. వారితో పాటు స్థానికులు రవీందర్‌రెడ్డి గంగిరెడ్డి, మునిరత్నం, కే.సురేష్, బాలి రెడ్డి, శేఖర్‌రెడ్డి, వరదా రెడ్డి, ఎన్.సుబ్రమణ్యం,ఏ సుబ్రమణ్యం రెడ్డి, పి వెంకటకృష్ణయ్య, పి.చంద్రశేఖర్, తిరుమూలం సిహెచ్ వెంకటేష్, బాచి,మాతయ్య, కే. ముని చంద్ర, వెంకటస్వామి, సుకుమార్ తదితరులున్నారు.

## ఉరుసు ఆహ్వానం



**శ్రీకాళహస్తి డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణంలో హజరత్ జుమ్లేషా దర్గా ఉరుసు పండగ ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్, నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ ఉరుసు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉర్సు ఇన్విటేషన్ తిరుపతి జిల్లా కలెక్టర్ , డిఆర్ఓ గా టాస్క్ ఫోర్స్ ఎస్పీ ఆహ్వానించడం జరిగిందని దర్గా నిర్వాహకులు మంగళవారం పత్రికలు వారికి తెలిపారు. వారు మాట్లాడుతూ కాళహస్తి పట్టణంలో దర్గా ఉరుసు సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని అతిథులు చాలామంది విచ్చేస్తున్నారని అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కుమ్మర మిట్ట యానాది కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించండి



**ఏర్పేడు, డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మోదుగుల పాలెం పంచాయతీలో ఉన్న కుమ్మరమిట్ట యానాది కాలనీలో నివసిస్తున్న 50 యానాదుల కుటుంబాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. ఆయన యానాది కాలనీని పరిశీలించిన తర్వాత ఈ కాలనీలో కనీసం త్రాగునీరు,వీధిలైట్లు లేక డ్రైనేజ్ కాలవలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల్లో ఓట్లకు వచ్చి వారి ఓట్లతో గెలిచినటువంటి ప్రజా ప్రతినిధులు కూడా యానాదుల దుర్భర జీవితాలను పట్టించుకోని పాపాన పోవడం లేదన్నారు. స్థానిక ప్రభుత్వ అధికారులు యానాదులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తొండు మల్లికార్జున్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమేష్, యానాది సంఘం నాయకులు ఈశ్వరయ్య, వెంకటేష్, శివ ,మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల భవిష్యత్‌కు నర్సులే మూలం..

తొట్టంబేడు డిసెంబర్ 23 ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, భవి ష్యత్ నిర్మాణంలో నర్సుల పాత్ర అత్యంత కీలక మని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల ఓ ఎస్ డి.రామోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్ర దేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి గౌతమి, ఐఏఎస్ సూచనల మేరకు మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగ కాలనీ వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలికల విభాగంలో ఒక రోజు నర్సుల శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, సత్యసాయి జిల్లాల పరిధి లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న నర్సులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఓ ఎస్ డి రామోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆరు శిక్షణ తరగతులు పూర్తయ్యాయని, ఇది ఏడవ శిక్షణ కార్యక్రమమని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రెడ్డి రూపేష్ గౌడ్ మాట్లాడుతూ, నర్సులు చిత్తశుద్ధితో సేవాభావంతో పనిచేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. లలిత మాట్లాడుతూ, సేవాభావంతో పని చేసినప్పుడే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయభాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రజని, ఉపాధ్యాయులు, నర్సులు తదితరులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పలమనేరులో సందడి చేసిన అనసూయ

పలమనేరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



పలమనేరులో ఓ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి సినీనటి, జబర్దస్త్ యాంకర్ అనసూయ విచ్చేసి సం దడి చేశారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ము ఖ్య అతిథిగా విచ్చేయగా అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో జనసంద్రంతో పోటెత్తింది. మదనపల్లె రోడ్డులో కొత్తగా కానాస్ షాపింగ్‌మాల్ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అనసూయ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మధ్యాహ్నం 3 గంటలకు పలమనేరులో అనసూయకు మేళతాళాలు, బ్యాండు వాయిద్యాలతో బాణసంచా కాల్పులతో ఘన స్వాగతం లభించింది. షాపింగ్ మాల్‌లో చీరలతో పాటు అమ్మకానికి సిద్దంగా వున్న బట్టలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత మెచ్చిన కొత్త కొత్త ప్యాషన్ బట్టలు ఈ షాపింగ్ మాల్‌లో ఉండడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి షాపింగ్ మాల్‌లు రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**కుప్పం, డిసెంబర్ 23 ప్రభాతవార్త** స్థానిక కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డా॥ బిసి నాగరాజ్, ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, సెక్రటరీ సాగర్ రాజ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసం దర్భంగా డా॥బిసి నాగరాజ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండగ ప్రాధాన్యతను వివరించారు. ప్రేమ,ఐక్యత, సేవాభావం అనే క్రిస్మస్ సందేశాన్ని చేరవేశారు. ఈసందర్భంగా విద్యార్థినులు క్రిస్మస్ తాత వేషాలు, నాటకాలు, నృత్యాలు ప్రదర్శించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పోలవరానికి అమరజీవి పేరు సరైనది



**కుప్పం, డిసెంబర్ 23 ప్రభాతవార్త** పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలనే ఆలోచన సరైనదేనని ఎపి ఆర్యవైశ్య యువజన సంఘ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమరజీవి పేరు ప్రస్తావించడం పట్ల హర్షణీయం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటూ నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## నాణ్యమైన సేవలకే కరెంటోళ్ల జనంబాట

– రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్



**కుప్పం,డిసెంబర్ 23 ప్రభాతవార్త** కుప్పం రెస్కో పరిధిలో నాణ్యమైన సేవలు, విద్యుత్ వృధా అరికట్టేం దుకే ఎపిఎస్‌పిడిసిఎల్ తరపున కరెంటోళ్ల జనంబాట కార్యక్రమం చేపట్టినట్లు కుప్పం రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కమతమూరు గ్రామంలో ఎస్ఇ ఇస్మాయిల్ అహ్మద్ అధ్వర్యంలో ఈ కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా రెస్కో ఛైర్మన్ మాట్లాడుతూ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాలుచేపట్టడం జరుగుతోందన్నారు. విద్యుత్, ఇంధన పొదుపు గురించి వివరించారు. రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్లకు అందించే రాయితీలు, స్మార్ట్ మీటర్లతో కలిగే ప్రయోజనాల గురించి ఎస్ఇ తెలియ జేశారు. ప్రజలు,వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే 1912టోల్ ఫ్రీ నెంబరు లేదా18004251 55333వ9133331912నెంబర్లకుసమాచారంఅందించాలనికోరారు. కార్యక్రమంలోమున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, రెస్కో డైరెక్టర్లు ఆర్ముగ ం, అనసూయ, తులసినాథ్,శరణ్‌కుమార్, అమీర్, రెస్కో డిఇ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు ఎల్ఇడి లైట్ల పంపిణీ



**రామకుప్పం,డిసెంబర్ 23 ప్రభాతవార్త** మండలం లోని గ్రామ పంచాయతీలకు సిఎం చంద్రబాబునా యుడు ఆదేశాలతో కడద్వారా అందిస్తున్న ఎల్ఇడి లైట్లను మంగళవారం బళ్ల సచివాలయంలో నేతలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రంథాలయసంస్థ డైరెక్టర్ మునస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం అంది స్తున్న ఎల్ఇడి లైట్లు సెన్సర్‌తో పనిచేసి వాటంతట అవే ఆన్, ఆఫ్ అవుతాయన్నారు. గత ప్రభుత్వం గ్రామాల్లో వీధిదీపాలు కూడా ఏర్పాటుచేయలేదన్నారు. కార్యక్రమంలో నేతలు నాగభూషణం, మునిరత్నం,శ్రీనివాసులు, హనుమంతు, ఎర్రప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



**వి.కోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని యాలకల్లు పంచా యతీ వై.సి.బండపల్లి గ్రామానికి చెందిన రైతు రామేగౌడు (65) విద్యు ద్దాఘాతంతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. రామేగౌడు తన పొలం వద్ద విద్యుత్ స్టార్టర్‌ను ఆన్ చేసేందుకు వెళ్లగా దాంట్లో విద్యుత్ సరఫరా జరగడంతో షాక్‌కు గురై మృతి చెందా డన్నా రు. కుటుంబీకులు వి.కోట పోలీసులకు ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోలీసులు పంచనామా నిమిత్తం పలమనేరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వామిత్ర సర్వేకు సహకారం



**తవణంపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామిత్ర సర్వేకు గ్రామస్తులు సహకరించాలని ఆర్డీఓ శ్రీనివా సులు, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావులు తెలి పారు. మంగళవారం మండలంలోని ఎగువ మారేడు పల్లి గ్రామంలో స్వామిత్ర సర్వేపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామిత్ర సర్వే ద్వారా ప్రజలకు అనేక ప్రయోజనాలు వున్నాయని, ఇందుకు ప్రజలు సహకారం అందించాలన్నారు. అలాగే గతంలో పైలెట్ ప్రాజెక్టుగా పంచాయతీ పరిధిలో నిర్వహించిన భూసర్వేలో పలు అవకతవకలు చోటు చేసుకున్నాయని, దీనిపై సమగ్ర సర్వే నిర్వహించాలని గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రెవెన్యూ సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని 1,800 ఎకరాల భూమిని రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి, తహసిల్దారు మాధవరాజు, మండల టిడిపి అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు మోహన్‌నాయుడు, ప్రవీణ్‌నాయుడు, నాయకులు బాబునాయుడు, కంప్యూటర్ శివ, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**చిత్తూరుహెల్త్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ అముద ఛాంబర్‌లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ అముద నగర పరిధిలోని క్రైస్తవులందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మేయర్ ఛాంబర్‌లో మేయర్ అముద కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, డిప్యుటీ మేయర్ రాజేష్‌కు మార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.7.50 లక్షల సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**చిత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తులు చేసుకున్న ఏడు మంది లబ్దిదారులకు ఎంపీ దగు మళ్ళ ప్రసాదరావు మంగళవారం 7.50 లక్షల రూపాయల చెక్కు లను అందజేశారు. చిత్తూరు ఎంపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సిఎం సహాయనిధి కింద మంజూరైన నిధుల మొత్తంను లబ్దిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఆపదలో వున్న వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. సిఎం సహాయనిధి నిరుపేదల వైద్యం సేవలకు పెన్నిధి లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్‌ధారణతో ప్రాణాలకు రక్షణ



**చిత్తూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయ డంతో రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రాణాలకు రక్షణ వుంటుందని టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య పేర్కొ న్నారు. చిత్తూరుదర్గాసర్కిల్‌లోమంగళవారం హెల్మెట్ ధారణపై ద్విచక్రవాహనదారులకు ఇన్స్‌పెక్టర్ నెట్టికం ఠయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా సర్కిల్‌లో హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు తీసుకెళ్తున్న వాహనదారులను నిలిపి ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య వారికి హెల్మెట్ వినియోగిస్తే కలిగే లాభాలపై అవగాహన నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే ప్రాణాలకు ముప్పు అని స్పష్టం చేశారు. టుటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం




**బంగారుపాళ్యం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** బంగారు పాళ్యం మండల ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం మంగళ వారంఎన్నికైంది. మండల ఎపిటిఎఫ్ అధ్యక్షులుగా రవీం ద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా శంకరయ్య, ఉపాధ్యక్షులుగా మురళీకృష్ణ, పర్వీన్, ఇబ్రహీం, సునీత, చిరంజీవిలు, కార్యదర్శులుగా ఉమ, దేవరాజులు, గౌరవ అధ్యక్షులుగా వాసుదేవయ్య, కోశాధికారిగా విద్యా సాగర్, గౌరవ సలహాదారులుగా రవికుమార్, రాజ్యలక్ష్మీ, ఎంటిఎస్ టీచర్స్ సభ్యుడు అహ్మద్ భాషాలు ఎన్నికయ్యారు.

## హెల్మెట్‌ధారణపై ర్యాలీ

**బంగారుపాళ్యం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ పాఠశాల నుండి పాత రెవెన్యూ కార్యాల యం వరకు మంగళవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్‌ధారణపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడుపాలని సూచించారు. హెల్మెట్ లేని కారణంగా జరిగే ప్రమాదాల నందు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, హెడ్మాస్టర్ రాజేంద్ర, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**విజయపురం, డిసెంబరు 23 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) నుంచి వచ్చిన



చెక్కును విజయపురం మండలం పన్నూరు దళితవాడకు చెందిన రోస్‌కృష్ణన్‌కు మంగళవారం నగరి ఎమ్మె ల్యే గాలి భానుప్రకాష్ అందించారు. రోస్‌కృష్ణన్ అనారోగ్యంతో ప్రైవే టు ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం బిల్లును ఎమ్మెల్యే రిఫరెన్స్ లెటరు ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయా నికి పంపించారు. అక్కడి నుంచి 83 వేల 657 రూపాయల చెక్కు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

– జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్



**బంగారుపాళ్యం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ఉపా ధ్యాయులసమిష్టి కృషి ద్వారా ఉత్తమ ఫలితాలు అందిం చవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అక స్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గది, తర గతి గదులు, క్రీడా మైదానం తదితర అంశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడానికి వంద రోజుల ప్రణాళికపై ఉద్యాయులతో చర్చించారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులు హాజరు అయ్యేలా చూడాలన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఖోఖో, బాస్కెట్ బాల్ క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా డిఇఓ అభినంధించారు. హెడ్మాస్టర్ రాజేంద్రన్, ఎంఇఓ నాగేశ్వరరావు, రమేష్‌లు, ఉపాధ్యా యులు జనార్ధన రెడ్డి, జయకుమార్, గంటామోహన్, నరహరి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల లోని ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.

## సామాజికసేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లసేవ అభినందనీయం

– ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గౌరవ జిల్లా కార్యదర్శి



**చిత్తూరురూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త:** శ్రీమతి ఎన్‌పి సావిత్రమ్మ ప్రభుత్వకళాశాల ఎన్ఎస్ఎస్ వా లంటీర్లు స్పెషల్‌క్యాంపులో భాగంగా వల్లియప్పనగర్ లోని ప్రజలకు పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన, విప త్తుసహాయం, ప్రభుత్వపథకాల గురించి అవగాహన కల్పించడం అభినందనీయమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గౌరవ జిల్లా కార్యదర్శి, జిల్లా రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి ఆర్ సహదేవనాయుడు పేర్కొన్నారు. మంగళవారం శ్రీమతి ఎన్‌పి సావిత్రమ్మ ప్రభుత్వకళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డా.షమ్స్ అక్తర్ దత్తత గ్రామమైన వల్లియప్పనగర్ ప్రాథమిక పాఠశాలలలో నిర్వహిస్తున్న స్పెషల్‌క్యాంపుకు హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.మనోహర్, సహదేవనాయుడులు మాట్లాడుతూ సేవ ద్వారా విద్య అనే నినాదంతో సమాజానికి నిస్వార్థంగా సేవచేయడం ద్వారా సామాజిక స్పృహ, నాయకత్వలక్షణాలు, సమస్యల పరిష్కార లక్షణాలు పెరుగుతాయని వివరించారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు డా. షమ్స్ అక్తర్ ప్రత్యేకశిబిరంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వక్తల అభిప్రాయాలను నివేదికరూపంలో సమర్పించగా, చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతుల ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా. ఉషారాణి, రెడ్‌క్రాస్ సొసైటీకి చెందిన చిరంజీవి, డాక్టర్లు వెంకటేష్, కుమారి, ధర్మమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు నూతన వస్త్రాల పంపిణీ



**చిత్తూరురూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త:** చిత్తూ రు పట్టణం, సపోర్టుసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయుల రాత్రి వసతిగృహంలోని నిరాశ్రయులకు సంస్థ అధ్యక్షులు జోసఫ్‌రాజు నూతన వస్త్రాలను పంపిణీచేసారు. శీతాకాలంలోచలినుంచిరక్షణ కల్పించా లనే ఉద్దేశంతో నిరాశ్రయులకు నాణ్యమైన దుస్తులను అందించామని, సమాజంలో నిరాదరణకు గురైన నిరాశ్రయులు చలితో ఇబ్బందిపడకుండా వారికి వసతి, ఆహారం, ఆరోగ్యపరిరక్షణ కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన క్రైస్తవ దేవాలయాలు



**గంగాధర నెల్లూరు, డిసెంబరు 23 ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని అన్ని క్రైస్తవ దేవాలయాలను సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయాలకు కొత్త రంగు లు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు అలాగే బుధవారం అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు క్రైస్తవ సోదర సోదరీమణులు ఉపవాస దీక్ష తోదీపారాధనప్రార్థనలుఆయాదేవాలయాలపాస్టర్లఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

## మలేరియా పట్ల అప్రమత్తంగా వుండాలి : నిర్మల్ అలెగ్జాండర్



**చౌడేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** మలేరియా పట్ల అప్రమత్తంగా వుండాలని జోనల్ మలేరియా అధికారి నిర్మల్ అలెగ్జాండర్ అన్నారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. చిత్తూరు, కడప జిల్లాల్లో మలేరియా, డెంగీ వ్యాధుల ప్రభావం లేదన్నారు. వ్యాధులు రాకముందే ముందస్తు చర్యలు తీసుకొని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇళ్ళ మధ్యలో పెంట దిబ్బలు, వ్యర్థ పదార్థాలతో కూడిన కాలువలు, గుంటలు ఉండరాదన్నారు. ముఖ్యంగా కోళ్ళఫారాలు నివాస ప్రాంతాల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పంచాయతీ అధికారుల ద్వారా యజమానులకు నోటీసులు జారీ చేయించాలన్నారు. చౌడేపల్లి ఆరోగ్య కేంద్రంలో రోగులు అధికంగా వస్తుంటారనీ, డిప్యుటేషన్‌పై వెళ్ళిన అదనపు వైద్యురాలని రీకాల్ చేసుకోవాలని వైద్యాధికారిణి మోనాకు సూచించారు. అనంతరం పలు రికార్డులను తనికీ చేసి సంతృప్తిని వ్యక్త చేసారు. సింగిల్‌విండో అధ్యక్షుడు హరిరాయల్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

**చౌడేపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్ధశ పట్టుకొంది. మండలంలోని కొండయ్యగారిపల్లి, దుర్గసముద్రం, కాటిపేరి, కొండామర్రి, వెంగళపల్లి, ఆమినిగుంట పంచాయతీ గ్రామాల్లో అవసరమున్న ప్రదేశాల్లో సిమెంటు రోడ్లు వేసేందుకు రూ. 59.50లక్షలు మంజూరు చేస్తూ కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో గువ్వల రమేష్‌రెడ్డికి ఆయా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా గాలి సురేష్



**కుప్పం, డిసెంబర్ 23 ప్రభాతవార్త** యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా గాలి సురేష్ వరుసగా మూడోసారి ఎంపికయ్యారు. నగరిలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావే శాలు జరగ్గా అక్కడ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కుప్పం నియోజ కవర్గంలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం గాలి సురేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ఈసందర్భంగా మం డల యుటి ఎఫ్ అధ్యక్షుడు రామసుబ్రమణ్యం, ప్రధానకార్యదర్శి నారాయణ స్వామి, ఉపాధ్యాయులు గాలిసురేష్‌ను అభినందించారు.

## పారదర్శకతతో గ్రామాల్లో లేఔట్ల రూపకల్పన

– పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు – లేఔట్ నిర్మాణంపై రైతులతో గ్రామసభ !!



**కుప్పం, డిసెంబర్ 23 ప్రభాతవార్త** సిఎం చంద్రబా బునాయుడు ఆదేశాల మేరకు గ్రామాల్లో పికెఎం ఉడా తరపున చేపట్టే లేఔట్ల రూపకల్పనను పారదర్శకంగా చేపడతామని పలమనేరు,కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పికెఎం ఉడా)ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం గుండ్ల సాగర ంలో పికెఎం ఉడా తరపెన చేపట్టే లేఔట్ నిర్మాణంపై రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ లేఔట్ల ద్వారా గ్రామ అభివృద్ధితో పాటు రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా లేఔట్ ప్రణాళిక వివరాలు, భూముల వినియోగం, రైతులకు కలిగే లాభ ం, పరిహారం, మౌలిక వసతులు తదితరాల గురించి డా॥ బిఆర్ సురేష్‌బాబు, అధికా రులు రైతులకు వివరించారు. రైతుల సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎపిఒ మధుసూధన్, టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కార్పోరేషన్ డైరెక్టర్లు బాబు, వేణుగోపాల్, సర్పంచ్ నాగరాజ్, రెస్కో డైరెక్టర్ అమీర్, షణ్ముగం, భాస్కర్, రాఘవ, బాలగంగాధర్, తహశీల్దార్ సీతారాం, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎన్జీవో అధ్యక్షుడికి ఘన సత్కారం



**తొట్టంబేడు డిసెంబర్ 23 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన చెంచురత్నం యాదవ్‌ను తొట్టంబేడు మండ లం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయు డు మాట్లాడుతూ చెంచురత్నంయాదవ్‌కు అభినందనలు తెలియజేస్తూ బాధ్యతాహితంగా విధులు నిర్వ హించాలని ఆయన కోరారు. ఉద్యోగ సంఘ నాయకులకు ఏపీ ఎన్జిజిఓ సభ్యులకు ఉద్యోగస్తులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు. చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా ఎన్జీవో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా ఉంటూ ఉద్యోగ సంఘాల నాయకులకు, ఉద్యోగస్తులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఉద్యో గులసమస్యలుపరిష్కరించేదిశగాకృషిచేశానని‌అన్నారు. ఈ సన్మానాలు మరింత బాధ్యతను పెంచిందన్నారు.

## అర్బన్ ఎస్సై ధర్మారెడ్డికి ఘనసత్కారం



.రేణిగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త..రేణిగుంట అర్బన్ ఎస్సై గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ధర్మారెడ్డిని రేణిగుంట మండల బిజెపి యువనేత రాజ రాయల్ మంగళవారం అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఘనంగా సత్కరించారు. ధర్మారెడ్డి నిజంగా పేరులో ఉన్నట్టు ధర్మం వైపు మొగ్గు చూపుతారని రాజా ఈ సందర్భంగా అన్నారు. ఆయన విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరిస్తారని పేదలకు పార్టీలకు అతీతంగా న్యాయం చేస్తారని తెలిపారు. పేదల పక్షాన నిలబడి నిజమైన బాధితులకు సహాయం అందించాలని ఆయనను కోరారు.

## కరెంటోళ్ళ జనబాటలో సమస్యలు పరిష్కారం



**తిరుపతి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** కరెంటోళ్ల జన బాట కార్యక్రమంలో భాగంగా ఎస్పీడీసీఎల్ సిఎండి శివ శంకర్ లోతేటి మంగళవారం అన్నమయ్య జిల్లా పీలేరు మండలం పుట్టావాండ్లపల్లి గ్రామంలో పీలేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. అమీర్ భాషా, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామూర్తిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో 14 సమస్యలు సిఎండి దృష్టికి వచ్చాయి. వాటిలో వాలిపోయిన విద్యుత్ స్తంభం, ట్రాన్స్ఫార్మర్ను మరో ప్రాంతానికి మార్చడం, కిందకు వేలాడుతున్న విద్యుత్తు లైను, ఆలయానికి విద్యుత్ సర్వీసు మంజూరు, పగటి పూట వీధిలైట్లు వెలగడం, విద్యుత్ బిల్లు జనరేట్ కాకపోవడం తదితర సమస్యలు ఉన్నాయి. వాటిలో 8 సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. కొత్తగా విద్యుత్ స్తంభాలను, లైన్లను ఏర్పాటు చేయడం వంటి సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశం చారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



భాకరాపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త: చిన్నగొట్టిగల్లు మండలానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాగభూషణ మ్మకు 70918 వెంకటసుబ్బయ్య శెట్టి కి 40600 రంగన్న గారి గడ్డ కు చెందిన సహదేవకు 84,928 ఖాదర్ సాహెబ్ కు 36,365 తిప్పి రెడ్డి గారి పల్లికి చెందిన నరేష్ నాయుడు 343,000 వెంకట్ రెడ్డికి 61000 దిగువూరుకు చెందిన రాజేశ్వరి 25000 నారాయణ కు ఒక 114000 నెల్లుట్ల వారి పల్లి కి చెందిన భరత్ కుమార్ రెడ్డికి 273,000 చిట్టిచెర్లకు చెందిన చలపతికి 50,000 లు ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే పులివర్తి నానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమం లో టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు

## తమిళనాడు వాసి అరెస్ట్



**తిరుపతి,డిసెంబర్ 23ప్రభాతవార్త:** తిరుపతి నగరంలో కూలీ పనులు చేసుకుంటూ దొంగతనానికి అలవాటుపడిన తమిళనాడు రాణీపేట పనపాకంకు చెందిన మారుముత్తువిజి(23),బాలుడు ఇద్దరూ మోటారుసైకిళ్ళు చోరీచేస్తున్నారు. తిరుపతి డిఎస్పీ భక్తవత్స లంకు అందిన సమాచారంతో ఈస్టు సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ హేమాద్రి పాతతిరుచానూరురోడ్డులో పరమేశ్వరిగుడి సమీపంలో ముళ్ళకంపల్లో దాచిఉంచిన ఆరు మోటారుసైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. విక్రయించేందుకు సిద్దంగా ఉండగా ఎస్ఐ హేమాద్రిసిబ్బంది పట్టుకున్నారు. వీరిని డిఎస్పీ భక్తవత్సలం, సిఐ శ్రీనివాసులు అభినందించారు.

## ఆరుద్ర నక్షత్రం రోజు ప్రత్యేక సేవ



**ఏర్పేడు,డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గుడిమల్లంలో వెలసిన అనందవల్ల పరశురామేశ్వరాలయంలో కొత్త సేవకు శ్రీకారం చుట్టినట్లు ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు మంగళవారం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ తమ కమిటి జనవరి 3న జరిగే 'ఆరుద్ర'సందర్భంగా 'వస్త్ర సేవను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు కుటుంబంతో పాల్గొనవచ్చున్నారు.ఈ సేవలో పాల్గొనే భక్తులు స్వామి వారికి 9కి 5 పట్టు పంచెలు ఆరుఅడుగుల పూల మాల పూజా సామగ్రితోపాటు ఆలయానికి రూ.5వేలు రుసుము చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.పూజలు జరిపించుకునే భక్తులకు దేవస్థానం స్వామి వారి పట్టువస్త్రంను శేష వస్త్రంగా అందించబడుతుందని అలాగే లడ్డు,కొబ్బరి కాయ అన్న ప్రసాదం స్వామి వారి విభూది ప్రసాదంగా అందించబడుతుందని గిరినాయుడు వివరించారు.

***కొత్త కమిటి సారధ్యంలో భక్తుల సేవకు ప్రాధాన్యత:***
శైవ క్షేత్రాలకు నిలయంగామారిన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రపంచ ప్రసిద్ది చెందిన పురావస్తు పర్యవేక్షణలో నిర్వహించే దివ్యక్షేత్రం గుడిమల్లం అలయం.ఇక్కడ ఒరెండవ సారి తనకు చైర్మెన్ అవకాశం వచ్చిందని ఇక్కడ భక్తులకు మెరుగైన సేవలందించుటకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డితోఎప్పటికప్పుడుచర్చించుకుంటూప్రణాళికలురూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు.

## వైకాపా కేసులు: దేశం నాయకుల తిప్పలు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** వైకాపా ప్రభుత్వంలో బనాయించిన దళిత,గిరిజన వేధింపు కేసుల కు సంబంధించి తెలుగుదేశం తమ్ముళ్ళు కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా నాటి కేసుల శాపం వవెంటాడుతూనే ఉంది.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం నాయకులు రావిళ్ళ మునిరాజానాయుడు,ప్రస్తుత ఉమ్మ డి చిత్తూరుజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి, శ్రీకాళహస్తి మండల నాయకుడు కామేష్ యాదవ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గుమ్మడి దశరధాచ్చారిపట్టణ టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ బాలు డిల్లి బాబు, బిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్‌రావు,మాజీ మున్సిపల్ చైర్మెన్ మిన్నలరవి,బాలాజిరెడ్డి అప్పటి తెలుగుదేశం మహిళా నాయకురాలు చక్రాల ఉష తదితరులపై బనాయించిన దరిమిలా వాయిదాలకు తిరుపతి కోర్టు హాజరయ్యార్లు.సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకుపట్టించుకోలేదు.దాంతోతెలుగుదేశంతమ్ముళ్ళు నొచ్చుకుంటూ కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

## వక్ఫ్‌బోర్డు అధికారిని నియమించండి: మైనాటిల సమస్యలు పరిష్కరించండి:



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో వక్ఫ్‌బోర్డుకు అధికారిని నియమించి మైనారిటిలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మెన్,రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్‌బాషా సారధ్యంలో మంగళవారం డిఆర్‌ఓకువినతి పత్రం అందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 20నెలలు దాటుతున్నా ఇప్పటి వరకు రాష్ట్రంలో మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలేమిటి? అనేదిశగా చర్యలు తీసుకోలేదని సిరాజ్ ఆరోపించారు.డిఆర్‌ఓ జి.నరసింహులు మైనారిటి నాయకులు విన్నవించిన సమస్యలను సావధానంగా విన్న తరువాత త్వరగా ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అధికారి నియామకానికి చర్యలు తీసుకుంటామనిభరోసా ఇచ్చినట్లు సిరాజ్ వివరించారు.ఆయనతో పాటు మాజీ తిరుపతిజిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ కరీముల్లా, వలి, ఇలియాజ్,షేక్ అహమ్మద్ తదితరులున్నారు.

## హిందీ పరీక్షల్లో విద్యాజ్యోతి విద్యార్థుల ప్రతిభ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 23 ప్రభాతవార్త** ఇటీవల దక్షిణ భారత్ ప్రచార సభ వారు నిర్వహించిన హిందీ పరీక్షల్లో శ్రీకాళహస్తిలోని విద్యాజ్యోతి ఇంగ్లీష్‌మీడియం పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపి సత్ఫలితాలు సాధించారు. ఈ నేపధ్యంలో మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ రెడ్డి సారధ్యంలో విద్యార్థులను అభినందిస్తూ ఉత్తీర్ణులైన సర్టిఫికేట్లను అందజేసారు. ఫలితాలు విద్యార్థుల్లో ప్రోత్సాహమిస్తాయని,విద్యార్థుల్లో మనోభావాలను ఎపెంపొందింపజేస్తాయన్నారు.హిందీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు.

## సెయింట్ జేవియర్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



**తొట్టంబేడు,డిసెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పొలిమేరల్లోని సెయింట్‌జేవియర్స్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో మంగళవారం మందస్తు క్రిస్మస్ వేడుకలను ముందస్తుగా నిర్వహించారు.శ్రీకాళహస్తిలోని చర్చిల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు క్రిస్మస్ వేడుకలకు సంబందించి విద్యార్థుల్లో అవ గాహన కల్పించుటకు ప్రయత్నిస్తున్నారు.ఈ నేపధ్యంలోసెయింట్‌జేవియర్స్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ఫేగ్లీ సారధ్యంలో క్రిస్మస్ సంబరాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రేమను పంచుతూ పేదవారికి సాయం చేయాలని మంచిగా జీవించాలని తన సందేశాలను అ ందించారు. అన్ని తరగతుల పిల్లలు తన నృత్యాలతో అందర్ని అనందాన్ని కల్గించాయి. పిల్లలు శాంతా క్లాస్ వేషధారణలతో అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందించారు.

## టిడిపి రాష్ట్ర మొదలియార్ సంఘం డైరెక్టర్ భాస్కరన్ జన్మదిన వేడుకలు



**నారాయణవనం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మొదలియార్ సంఘం డైరెక్టర్ ఎన్ భాస్కరన్ 62వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనయుడు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్ దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ ఇంచార్జీ కె ధనంజయులు టిడిపి నాయకులు మాణిక్యంరెడ్డి, రమేష్‌బాబు, శంకరయ్య, మోహన్, బిఎం నరేష్, రాజశేఖర్‌యాదవ్, పురుషోత్తం, వేలురెడ్డి, మురుగేశరెడ్డి, గోవిందరాజులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీకి అత్యవసర చికిత్స అందించిన ప్రసూతి వైద్యశాల వైద్యులు



***తిరుపతి హెల్త్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*** ఎస్వీ వైద్య కళాశాల, ప్రసూతి ఆసుపత్రి విభాగాధిపతి, సూపరింటెండెంట్ డాక్టర్ జి ప్రమీల దేవి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల, మహిళ వి. శ్రీదేవి వైఫ్ అఫ్ వెంకటేష్, దిగువ పుత్తూరు గ్రామం, కెవిబిపురం మండలం, తిరుపతి జిల్లా నివాసి మునుపటి కాన్పు సిజేరియన్ ఆపరేషన్ కావడంతో కాన్పు నిమిత్తం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి శ్రీకాళహస్తిలో చేరారు. ముందుగా ప్రణాళిక చేసిన శస్త్ర చికిత్స చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో వెంటనే సిపిఆర్ చేసి ఇంటుబేషన్ చేసి వైద్యులతో పాటు ప్రసూతి ఆసుపత్రికి తరలించారు. ప్రసూతి ఆసుపత్రి నందు అన్ని పరీక్షలు నిర్వహించి బీపీ స్థిరంగా లేకపోవడంతో అత్యవసర శస్త్ర చికిత్స చేసి గర్భాశయం తొలగించారు. రోగి ప్రాణాపాయం నుంచి కోలుకున్నారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ ప్రమీల దేవి విభాగాధిపతి సూపరింటెండెంట్ డాక్టర్ అరుంధతి డాక్టర్ బాలాజీ, డాక్టర్ శ్రీవాణి, సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ సుధాకర్, డాక్టర్ హరిబాబు, డాక్టర్ చిరిమల, ఎంతో కష్టతరమైన శస్త్ర చికిత్స నిర్వహించారు. ఎన్ఎస్తీషియ విభాగాధిపతి డాక్టర్ పద్మ, డాక్టర్ ఎస్ఎస్ రావు డాక్టర్ రంగనాథన్, మరియు ఇతర నర్సింగు వైద్య సిబ్బంది తదు తరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుచే కెవిచౌదరికి విశిష్ట అవార్డు



**తిరుపతి విద్య,డిసెంబర్ 23 ప్రభాత వార్త** ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కేవీ చౌదరికి వివిధ రంగాల్లో సేవలు అందించడంతో ఆయనకు విశిష్ట అవార్డును గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాజభవన్లో సత్కరించారు.ప్రజాడైరీ మాస పత్రిక 25 వసంతాలు పూర్తి అయిన సందర్భముగా పలు రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులు ప్రధానం చేశారు ఇందులో కె.వి చౌదరికి విశిష్ట అవార్డు ద్వారా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కె.వి చౌదరి మాట్లాడుతూ గోవా గవర్నర్ వద్ద ఈ అవార్డు అందుకోవడం తన చాలా ఆనందం కలిగించిందన్నారు. అనంతరం ప్రజా డైరీ మాసపత్రిక క్యాలెండర్‌ను గోవా గవర్నర్‌తో పాటు కెవి చౌదరి ఆవిష్కరించడం జరిగింది.

## డాక్టర్ పి.సి. రాయులకు హిందీ సలహా కమిటీ సభ్యత్వం



**తిరుపతి విద్య, డిసెంబర్ 23 ప్రభాత వార్త** భారత ప్రభుత్వం,హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఓడరేవులు, షిప్పింగ్,జలమార్గాల మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీలో సభ్యుడిగా డాక్టర్ పి.సి. రాయులను నియమించారు. ఈ నామినేషన్ తక్షణమే అమల్లోకి వస్తూ మూడు సంవత్సరాల కాలానికి వర్తించనుంది. పి.సి. రాయులు గతంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సి ఐ), ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి,పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బొగ్గు,ఉక్కు రంగాలకు సంబంధించిన సంస్థలు సహా భారత ప్రభుత్వంలోని అనేక కీలక మంత్రిత్వ శాఖలు, చట్టబద్ధ సంస్థల్లో సభ్యుడిగా సేవలందించారు. .

## విద్యార్థినుల విజ్ఞానం గ్రామానికి గర్వకారణం



**చంద్రగిరి, డిశంబర్ 23 ప్రభాతవార్త:** తొండవాడ మోడల్ ప్రైమరీ స్కూల్లో 5వ తరగతి చదువుతున్న కె.లాస్యప్రియ, ప్రతిభ విద్యార్థినుల విజ్ఞాన ప్రతిభ గ్రామానికే గర్వకారణమని టిడిపి సీనియర్ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి అన్నారు. విద్యార్థినుల ప్రజ్ఞను గౌరవిస్తూ ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, ఎంఈఓ-2 భాస్కర్‌బాబు, హెచ్ఎం సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు ప్రోత్సాహక బహుమతులు అందజేసి దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిబిషన్‌లో గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ టెక్నాలజీ ప్రదర్శనలో కె.లాస్యప్రియ, ప్రతిభ సోమవారం తిరుపతిలో జరిగిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో తమ అత్యుత్తమ ప్రదర్శన ద్వారా రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంఎల్ఏ పులివర్తి నాని చేతులమీదుగా బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, రఘునాధరెడ్డి, సుదర్శన్, జగన్నాధరెడ్డి,రాఘవేంద్ర,మహేష్‌రెడ్డి, అయ్యప్ప, పరశురామ్, హరి, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి భక్తుడు శక్తిదాసన్ సైకిల్ యాత్ర

42 సంవత్సరాలుగా ఏడాదికి ఒకమారు



**చంద్రగిరి, డిశంబర్ 23 ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి భక్తుడు శక్తిదాసన్ (63) తన సైకిల్ యాత్రలో మంగళవారం తిరుచానూరు చేరుకున్నారు. తమిళనాడు, కోయంబత్తూరు జిల్లా, కినత్తుకడవు, సింగరామ్ పాళ్యంకు చెందిన శక్తిదాసన్ (63) తిరుమల శ్రీవారి దర్శనార్థం సైకిల్‌పై వచ్చారు. ఈ క్రమంలో చంద్రగిరి బైపాస్ రోడ్డులోని నాగాలమ్మ ఆలయం వద్ద అమ్మవారిని దరి ్శంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనార్థం 42వ సంవత్సరం సైకిల్‌పై 400 కిలోమీటర్లుకు పైగా ప్రయాణించినట్లు తెలిపారు. మంగళవారం తిరుచానూరులో శ్రీపద్మావతీ అమ్మవారిని దర్శించుకుని రాత్రి అక్కడే బస చేయనున్నట్లు తెలిపారు. బుధవారం వేకువజామున కాలినడకన తిరుమల చేరుకుని స్వామి వారిని దర్శించుకుని తిరిగి వెళ్ళనున్నట్లు తెలిపారు. స్వామీజీ 63 ఏళ్ళ వయస్సులో సుదూర ప్రయాణం పైగా సైకిల్ తొక్కుకుంటూ రావడం కష్టం కదా అని ప్రశ్నిస్తే తిరుమల శ్రీవారి పట్ల తనకున్న భక్తి ఆ కష్టాన్ని దూరం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో 1986 అక్టోబర్ 16 నుండి 56 రోజుల పాటు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు అక్కడి నుండి తిరిగి తమిళనాడులోని శాలం వరకు సైకిల్‌పై ఆధ్యాత్మిక యాత్ర విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

## ఉపాధిహామీ పనులు సందర్శించిన ఛత్తీస్‌ఘడ్ ఈజిఎస్ బృందం



**రామచంద్రాపురం, డిశంబర్ 23 ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన ఈజిఎస్ బృందం మంగళవారం సందర్శించారు. మిట్టకండ్రిగ గ్రామంలోని చంద్రశేఖర్ పొలంలో తవ్విన పారమ్ ఫాండ్‌ను, మునిరత్నం నాయుడు పొలంలో నాటిన మామిడి చెట్లను, ఖండిత కందకాలను, భారతం మిట్ట వద్ద పశువుల నీటితొట్టెను పరిశీలించారు. కుప్పం బాదూరు పంచాయతీలో అత్యాధునికంగా నిర్మించిన మ్యాజిక్ డ్రైన్‌ను, గంగిరెడ్డిపల్లిలో నిర్మించిన గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా భవనాలను, కమ్మకండ్రిగ పంచాయతీ కన్వర్జేషన్ క్రింద నిర్మించిన సిసి రోడ్డును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస ప్రసాద్, చంద్రగిరి ఏపిడి రెడ్డెప్ప, జిఐఎస్ గుణశేఖర్, ఎంపిడిఓ పులిరామ్ సింగ్, ఏపిఓలు చంద్రశేఖర్ రాజు, సుజాత, ఈసి భాగ్యలక్ష్మి, టిఎలు ఆరోగ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగు చేసే వారికే యూరియా : ఏఓ

**రామచంద్రాపురం, డిశంబర్ 23 ప్రభాతవార్త:** పంట సాగు చేసే వారికి మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నట్లు ఏఓ మమత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో రైతులకు ఎంఆర్‌పి ధరలకే యూరియాను అందిస్తున్నట్లు తెలిపారు. 2వ విడత యూరియాను నేటి నుండి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు యూరియాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయితీ డ్రైవర్ మృతి



**రేణిగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త.**రేణిగుంట పట్టణం రమణ విలాస్ సర్కిల్ వద్ద మంగళవారం పంచాయితీ ట్రాక్టర్ ను లారీ ఢీకొన్న ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ చిన్నయ్య మృతి చెందాడు. మరో కార్మికుడు సుధాకర్ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు ఇలా రేణిగుంట పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న చిన్నయ్య విధి నిర్వహణలో భాగంగా రమణ విల్లా సర్కిల్ వద్ద పనిచేస్తుండగా బ్రేకులు ఫెయిల్ అయిన ఓ లారీ అతివేగంగా ట్రాక్టర్ను వెనుకవైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ చిన్నయ్య తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. అతనితోపాటు మరో కార్మికుడు సుధాకర్ తీవ్ర గాయాలతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు పొందుతున్నాడు. మృతి చెందిన చిన్నయ్య కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, గాయపడిన, మృతి చెందిన కార్మికుల కుటుంబాలలో ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణులు, పంచాయతీ కార్మిక నాయకుడు సుబ్బరాజు డిమాండ్ చేశారు.

## బిజెపిని బలోపేతం చేయండి...



**రేణిగుంట డిసెంబర్ 23 ప్రభాతవార్త** భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలోని బిజెపి పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేయాల్సిన బాధ్యత యువతరంపై ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ యువతకు పిలుపునిచ్చారు. రేణిగుంట పట్టణంలో మంగళవారం రేణిగుంట మండల యువ మోర్చా అధ్యక్షుడు బొమ్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పెద్ద ర్యాలీ నిర్వహించారు. శ్రీకాంత్ నేతృత్వంలో దాదాపు 100 మంది యువకులు బిజెపి పార్టీలో చేరారు. వీరిని కోలా ఆనంద్ కుమార్ కాషాయ కండువాలు కప్పి గౌరవంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువ కార్యకర్తలు కోలా ఆనంద్ ను ఘనంగా సత్కరించారు. తనకు మండల స్థాయి పదవి రావడానికి సిఫార్సు చేసిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్ ను బొమ్మి శ్రీకాంత్ మెమెంటూ ఇచ్చి శాలువ కప్పి ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోవతి, రేణిగుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు నరేష్ రాయల్, మండల ఉపాధ్యక్షుడు రాజా రాయల్ , బిజెపి నాయకులు కార్యకర్తలు కోలా ఆనంద్ అభిమానులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఆ పదిరోజులు పార్కింగ్‌కు ఆటంకం లేకుండా చూడాలి

-ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్



**తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి** ఎంతో పవిత్రమైన పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు అశేషంగా భక్తులు తిరుమలకు వస్తారని, 30,31,. జనవరి 1తేదీల్లో ప్రముఖులు తిరుమలకు వస్తారని ట్రాఫిక్ సిఐ ఫి.హరిప్రసాద్ తెలిపారు. సామాన్య భక్తులకు ఎక్కడా అసౌకర్యం లేకుండా చూడాలని ,ట్యాక్సీలు పూర్తిగా ఔటర్‌రింగురోడ్డులోనే నడపాలని సూచించారు. భక్తులకు మర్యాదపూర్వకంగా సేవలందించాలని హితవు చేశారు. భక్తులు ఎక్కడెక్కడ ి నుండో ఇక్కడకు వస్తారని, వారికి మర్యాద పూర్వకంగా, సేవాభావంతో సేవలందించాలన్నారు. వాహనాల ను పార్కింగ్ స్థలాల్లో ఎక్కడా ఉంచవద్దని, ఔటర్‌రింగురోడ్డుల్లోసక్రమంగా పార్కింగ్ చేసుకోవాలని, భక్తులతో దురుసుగా ప్రవర్తించకూడదని ,అతివేగంగా వాహనాలను నడపరాదని హెచ్చరించారు.

## మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి అధికారిని నియమించాలి

వైకాపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా



**తిరుపతిరూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త** :.జిల్లాలో మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వక్ఫ్ బోర్డు అధికారిని తక్షణమే నియమించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా కోరారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జి. నరసింహులుకు వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, మైనారిటీ వర్గాలకు సంబంధించిన భూసమస్యలు, పరిపాలనాపరమైన ఇబ్బందులు పరిష్కరించేందుకు ప్రత్యేక వక్ఫ్ బోర్డు అధికారిని నియమించడం అత్యవసరమని సిరాజ్ బాషా ఈ సందర్భంగా వివరించారు. వక్ఫ్ బోర్డు అధికారుల లేమితో మైనారిటీలకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా మేజిస్ట్రేట్ వినతి పత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సమస్యలపై సమగ్రంగా చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కరీముల్లా వల్లి, ఇలియాజ్ షేక్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 25న పుత్తూరులో హిందూ సమ్మేళనం

**పుత్తూరు రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త:** భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజం, కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచి మన దేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో 1925వ సంవత్సరంలో రాష్ట్రీయ స్వయంసేవక సంగ్ విజయదశమి రోజున ప్రారంభించబడింది. గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని, మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేస్తారని వారు తెలిపారు. జగన్మాత సేవాశ్రమం పీఠాధిపతులు శివానందస్వామిజీ, శ్రీ అలూరు రామకృష్ణ, ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్, పుత్తూరు శ్రీ వేములపాటి రవి, రాష్ట్ర కళాశాల విద్యార్థి ప్రముఖ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## రాయపేడులో ఉచిత పశు వైద్య శిబిరం

**కేవీబీ పురం, డిసెంబరు 23 ప్రభాతవార్త:** కేవీబీ పురం మండలం రాయపేడు గ్రామ పంచాయతీలో మంగళవారం పిచ్చాటూరు ఏడీ చంద్రశేఖర్ సూచనతో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 61 పశువులు, 45 బర్రెలకు, 227 మేకలకు, 320 గొర్రెలకు ఉచితంగా వైద్యం అందించారు. దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. అన్ని పశువులకు బూటాక్స్ స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు ఏడీ చంద్రశేఖర్, ఆరె పశువుల డాక్టర్ పార్థిబన్, కోవనూరు నాగేంద్రరెడ్డి, పశు వైద్య సిబ్బంది మురళి, ప్రవీణ్, హరీష్, హేమ, డిల్లీ కుమారి, హేమాద్రి, అమర్‌నాథ్, బాలముని, గురుప్రసాద్, ప్రతాప్, వెంకటేష్, మునికృష్ణ, వెంకటేష్, గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## పుదుకుప్పం గ్రామంలో కరెంటోళ్ళ జనబాటకు శ్రీకారం



**సత్యవేడు, డిసెంబరు 23 ప్రభాతవార్త:** సత్యవేడు మండలం పుదుకుప్పం గ్రామంలోస్థానిక విద్యుత్‌శాఖ అధికారులు కరెంటోళ్ళ జనబాటకు శ్రీకారం చుట్టారు. మంగళవారం సత్యవేడు విద్యుత్‌శాఖ వాసుదేవయ్య ఆధ్వర్యంలో సబ్ ఇంజనీర్ రవి, ఫోర్ మెన్ కృష్ణారెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు, లైన్‌మెన్‌లు శేఖర్, బాబు తదితరుల బృందం పుదుకుప్పంలో పర్యటించి అక్కడ విద్యుత్ సమస్యలు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులు, వినియోగదారులతో ఆరాతీశారు. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న 8 విద్యుత్ స్తంభాలను గుర్తించారు. వీటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి అంచనాలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఈ విద్యుత్ ఏఈ వాసుదేవయ్య పేర్కొన్నారు. అలాగే ఆర్డీఎస్ఎస్ పథకం కింద ఏర్పాటు చేసిన వంద కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు రెండు పని చేయడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆర్‌డీఎస్ఎస్ ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జేఎల్ఎంలు, వినియోగదారులు పాల్గొన్నారు.

## వెంకటబ్రహ్మనాయుడుకు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి యూనివర్సిటీ, డిసెంబర్ 23 ప్రభాతవార్త** ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఆ శాఖ అధ్యాపకుడు ఆచార్య ఆర్. తమిల్ సెల్వన్ పర్యవేక్షణలో, అదే శాఖకు చెందిన ఎస్వీయూ అధ్యాపకుడు ఆచార్య సి.హెచ్.చెంగయ్య సహ పర్యవేక్షణలో దేవినేని వెంకట బ్రహ్మనాయుడు సమర్పించిన "మైక్రోగ్రిడ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పవర్ క్వాలిటీ మరియు నియంత్రణ వ్యూహాలు" అనే సిద్ధాంత వ్యాసం కూ డాక్టర్ ప్రదానం చేస్తున్నట్టు అన్నామలై విశ్వవిద్యాలయం డైరెక్ట్ రేట్ అఫ్ అకాడమిక్ రీసెర్చ్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కాగా ఎస్వీయూ ఒప్పంద అధ్యాపకుడు అయిన దేవినేని వెంకట బ్రహ్మనాయుడు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి చెందిన దేవినేని శ్రీనివాసులు కుమారుడు. ఈ సందర్భంగాఆయనకుఎస్వీయూ అధ్యాపకులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిశోధనా రచనపై వర్క్‌షాప్



**తిరుపతి యూనివర్సిటీ, డిసెంబర్ 23 ప్రభాతవార్త** విశ్వవిద్యాలయ పరిశోధనా విద్యార్థుల కోసం ఇంగ్లీష్ విభాగం మరియు సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, పరిశోధనా రచనపై రెండు రోజుల కార్యశాలను నిర్వహించాయి. అమెరికాకు చెందిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫెలో ఏంజెలా సూసన్ బకులా ప్రధాన రిసోర్స్ పర్సన్‌గా, ప్రొఫెసర్ పి. హరి పద్మ రాణి కన్వీనర్‌గా ఈ కార్యశాలను నిర్వహించారు. ఫార్మసీ, హోమ్ సైన్స్, బయో సైన్సెస్, ఇంగ్లీష్, ఎకనామిక్స్, ఉమెన్స్ స్టడీస్, కమ్యూనికేషన్ మరియు జర్నలిజం వంటి వివిధ విభా గాల నుండి పరిశోధకులు ఇందులో పాల్గొన్నారు. .

## పాఠశాల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి.

కమిషనర్ ఎన్.మౌర్య.



***తిరుపతి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*** దొడ్డాపురం వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 32వ వార్డు కార్పొరేటర్ శైలజ, అధికారులతో దొడ్డాపురం వీధిలోని ప్రభుత్వ పాఠశాలను కమిషనర్ పరిశీలించారు. మరుగుదొడ్లు మరమ్మత్తులు చేయించాలని, స్టేజి ఏర్పాటు చేయాలని, ప్రహరీగోడపై నెట్ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ మరమ్మతులు చేసేందుకు, అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్కూల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, ముందర ప్రాంతంలో చెత్త వేయకుండా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. పిల్లలు ఆడుకునేందుకు ఉన్నారు ఖాళీ స్థలం శుభ్రం చేసి అందుబాటులో కి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రాజు, ఎం.ఈ.ఓ. బాలాజీ, ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్ప రెడ్డి,ఉన్నారు.

**CHANGE OF NAME**

● I,ORUGANTI VENKATA SAILAJA (Old Name) W/o DEVISETTY SAINATH , R/at.D.No: 2-1-44, Bazzar Street, Naidupet Town and Mandal, Tirupati Dt. A.P. I have changed my name to DEVISETTY SAILAJA Henceforth, I will be known as DEVISETTYSAILAJA. (New Name).

**పేరు మార్పు**

పెద్దకొండ మునివెంకటేష్ తండ్రి పెద్దకొండ మునిరెడ్డి, డోర్ నెం.4-43, ఊటూరు గ్రామం, పెద్దకొండామర్రి పోస్టు, పెద్దయల్లకుంట్ల పంచాయతీ, చౌడేపల్లి మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఉండు నేను నా పేరును పెద్దకొండ వెంకటేష్ నుంచి పెద్దకొండ దేవాన్ష్ గా పేరు మార్చుకుంటున్నాను.ఇక మీదట నేను పెద్దకొండ దేవాన్ష్ గా పిలువబడతాను.

## తిరుచ్చి వాహనంపై కల్యాణ వెంకన్న

చంద్రగిరి, డిశంబర్ 23 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రవణ నక్షత్రంను పురస్కరించుకుని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న విశేష అలంకృతులై తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఇఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, దిలీప్ రెడ్డి, అర్చకులు ఆంజనేయాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

**చెరువు వేలం ప్రకటన**

తిరుపతి జిల్లా, దక్కిలి మండలం, వెలికల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని వెలికల్లు చెరువులో చేప పిల్లలు వేసి పెంచుకుని, అమ్ముకొను హక్కులను **143-5 ధనలికిగాను (1.7.2025 నుండి 30.6. 2026)** వరకు బహిరంగవేలం పాట నిర్వహించబడును. తేది : **26.12.2025** శుక్రవారం ఉ॥గం.లకు సర్పంచ్ గారి అధ్యక్షతన వెలికల్లు గ్రామ సచివాలయం నందు వేలం పాట నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనేవారు **14,000/-** రూపాయలు దరావత్తు చెల్లించవలెను.

సం/- పంచాయతీ కార్యదర్శి,
వెలికల్లు గ్రామ పంచాయతీ,
దక్కిలి మం॥ తిరుపతి జిల్లా

# గిరిజనులందరికి గృహాల నిర్మాణం

## - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, డిసెంబరు 23, ప్రభాతవార్త

గిరిజనులందరికి గృహాలను నిర్మిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలోని ఎస్టీ కాలనీలో టీవీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న గృహాలను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. పేదలకు పటిష్టమైన నివాసం కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో నిర్మాణ నాణ్యత, పనుల వేగం, లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను, గోడలు - పైకప్పుల బలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే, ఎక్కడా రాజీ పడకుండా ప్రమాణాలు పాటించాలని ట్రస్ట్ ప్రతినిధులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఇది కేవలం ఇళ్ల నిర్మాణం కాదు. ఎస్టీ కుటుంబాల భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, దీర్ఘకాలిక భద్రతకు అవసరమైన ప్రతి అంశాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్ల అప్పగింతకు ముందు పూర్తిస్థాయి తనిఖీలు తప్పనిసరిగా జరగాలని స్పష్టం చేశారు. టీవీఎస్ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రాజెక్టును నిర్ణీత కాలంలో పూర్తిచేసి, నాణ్యతలో ఎలాంటి లోటు లేకుండా లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం - స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఇలాంటి సామాజిక ప్రాజెక్టులు గ్రామీణ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ఈ క్రమంలో కూటమి నాయకులు, టీవీఎస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరుపతిలో స్పేస్ సిటి ..సీఎం

కోట,డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం అమరావతి నుంచి కోట మండలం విద్యానగర్ ఎన్‌బీకేర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో ఆయన వర్చువల్ విధానంలో విద్యార్థులతో మాట్లాడారు. అన్ని రంగాల్లో క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేబోతోందన్నారు. క్యూబిట్ వైసర్ సంస్థలతో కలిసి ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయన్నారు. ఆ తర్వాత ఎక్కడ తిరిగి చూడకుండా వ్యవయవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందుగు వేయడం జరిగిందన్నారు. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయన్నారు. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించిందన్నారు.తిరుపతిలో స్పేస్ సిటి ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని సీఎం వివరించారు. ఈవర్చువల్‌లో కళాశాల డైరెక్టర్, డాక్టర్, వి.విజయకుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్, ఎం.శ్రీనివాసులు,పాల్గొన్నారు.

## నేదురుమల్లితో నాయకులు భేటీ

వాకాడు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



రాష్ట్ర కమిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఆఫ్ మాజీ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో వైకాపా నాయకులు భేటీ అయ్యారు. సోమవారం మండల కేంద్రమైన వాకాడులో నేదరమల్లి నివాసంలో నాయకులతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో నాయకులు ఉండాలని సూచించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇప్పటి నుండే పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలతో మమేకమై ఉండాలని అన్నారు, టిడిపి చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో టిడిపి ప్రభుత్వం విఫలమైందని తెలపాలన్నారు, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసిక సమిష్టి కృషితో పార్టీ కోసం సైనికులు లాగా పనిచేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర వైకాపా నాయకుడు దామోదర్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు, నాయకులు నాగూర్ రెడ్డి, వాకాటి రవికుమార్, గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును అందజేస్తాం

### - డిఈ సీనయ్య

వెంకటగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని ఆ శాఖ డీఈఈ సీనయ్య తెలిపారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో సిఎండి శివశంకర్ లోతేటి నూతనంగా ప్రవేశపెట్టిన కరెంటోల జన బాటకు మంగళవారం స్థానిక విద్యుత్ అధికారులు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని స్థానిక పెరియవరం గ్రామంలో ,రూరల్ మండల పరిధిలోని యాతలూరు గ్రామంలో డిఈఈ సీనయ్య, ఏఈ అశోక్ రెడ్డిల ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది జన బాట కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మంగళ, శుక్రవారం స్థానిక అధికారులు, విద్యుత్ సిబ్బంది కలిసి ప్రతి ప్రాంతంలో లెవెన్ కె.వి లైన్, ఎల్టిలైన్లు, వ్యవసాయ విద్యుత్తు లైన్లు పరిశీలించి వాటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం, కిందకు వేలాడుతున్న తీగలను సరి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ ప్రాంత విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన రేస్ స్కూల్ విద్యార్థులు..

చిల్లకూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



చిల్లకూరు మండలంలోని చింతవరం గ్రామంలోని రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలని వరి పొలంలోకి తీసుకెళ్ళి రైతు యొక్క గొప్పతనాన్ని వివరించారు. పిల్లల యొక్క నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య మాట్లాడుతూ మన 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. పిల్లలందరికీ కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా కలుగు ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో రేస్ స్కూల్ ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మంత్రులు

తిరుమల,డిసెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:



పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యభక్తులకు టిటిడి ప్రాధాన్యత కల్పించి, సకల ఏర్పాట్లు చేపట్టిందని మంత్రులు తెలిపారు. రాష్ట్రమంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, తెలంగాణ నేత దామోదర రాజనర్సింహలకు టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరుని సన్నిధిలో పీవీ సింధు

వడమాలపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త: ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అప్పలాయగుంటలోని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. భర్త వెంకట దత్త సాయితో కలసి అప్పలాయగుంటకు చేరుకున్న సింధుకు ఆలయ అధికారి వేణుగోపాల్ స్వాగతం పలికి దర్శం ఏర్పాట్లు చేశారు. ప్రసన్న వెంకటేశ్వరుని దర్శించి మొక్కులు తీర్చుకున్న సింధు దంపతులకు అర్చకులు ఆలయ విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. షరాబు రవీంద్ర, టీటీడీ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి..సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే

### - ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం,డిసెంబర్ 23 ప్రభాతవార్త



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మొట్లచేను పంచాయతీ ఎంకె నూరు, ఇందిరా నగర్ గ్రామాలకు చెందిన పాతిక కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ తదితరులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. డా॥ శ్రీకాంత్ మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలోనే సిఎం చంద్రబాబు కుప్పంలో కోట్లరూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కృష్ణాజలాలు తీసుకువచ్చికరువు రహితంగా మార్చేందుకు చొరవ చూపారన్నారు. మరో పక్క 2203కోట్లతో ఏడు భారీపరిశ్రమలకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి సాంబశివం,పిఎసిఎస్ ఛైర్మన్ కృష్ణమూర్తి, నేతలు మోహన్, ప్రకాష్, విభూషణ్ తదితరులు

## గూడూరులో బంద్ విజయవంతం

గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



గూడూరును జిల్లా కేంద్రం చేయాలి లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలి డిమాండ్‌తో గూడూరు పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో గత 16 రోజులుగా రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. నేడు జేఏసీ ఆధ్వర్యంలో నియోజకవర్గ బంద్ నిర్వహించారు. గూడూరును జిల్లా కేంద్రం చేయాలి లేని పక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలన్న డిమాండ్‌తో గూడూరు నియోజకవర్గ బంద్ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసి సంఘీభావం తెలియజేశారు. విద్యార్థి జేఏసీ సభ్యులు పలు ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాలను మూయించారు. విద్యార్థి జేఏసీ సభ్యులు పలు ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాలను మూయించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. కొంతసేపు బస్సులు నిలిచిపోయాయి. గూడూరును జిల్లా కేంద్రం చేయాలని నినాదాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జ్యువెలరీ అసోసియేషన్ సభ్యులు, బార్ అసోసియేషన్ కూడా మద్దతు తెలిపారు.

## కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని ధర్నా

వెంకటగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త




ఉపాధి హామీ పథకంకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని రైతు కూలీ సంఘం నాయకులు ధర్నా చేశారు. ధర్నాను ఉద్దేశించి రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పరచి వికసిత్ భారత్ జి రామ్ జి పేరుతో కొత్తగా తెచ్చిన చట్టంతో గ్రామీణ వ్యవసాయ కూలీలు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని వాపోయారు. 125 రోజులకు పని దినాలను పెంచామని గొప్పలు చెప్పుకున్నప్పటికీ కొత్త చట్టంతో ఉపాధి హామీ చట్టం అమలు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం ఖర్చు చేస్తూ ఉండడంతో పథకం అన్నిచోట్ల అమలైందని కొత్త చట్టంతో 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించుకోవాలని చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భారాలు భరించలేక ప్రభుత్వాలు ముందుకు రాక ఆచరణలో పథకం నీరుగారి పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి జి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు జి తిరుపాలు, పి పెంచలయ్య రైతు కూలీలు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ ఆదాయం సాధించాలి

### - కెవికె అధిపతి డాక్టర్ శ్రీధర్

వెంకటగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. కిసాన్ దివస్ (జాతీయ రైతు దినోత్సవం) కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వికసిత్ భారత్ జి రామ్ జిలో భాగంగా గతంలో 100 రోజుల పాటు ఉండే ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకొనే మార్గాలను అన్వేషించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలలో నూతన సాంకేతిక విధానాలను రైతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వెంకటగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ. కేవీకే శాస్త్రవేత్తలు డా. పి. నాగార్జున రెడ్డి, డా. రాజీవన, వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి వ్యవసాయ అధికారులు సుజాత, శిరీష, విజయలక్ష్మి, వెంకటగిరి ఉద్యాన అధికారి ఆనంద్ రెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## చెరువు ఆక్రమణ పై స్పందించిన అధికారులు

దొరవారిసత్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త



శ్రీహరికోట వాసులు పేరుతో భూ కబ్జా అనే వార్త శుక్రవారం వార్త శీర్షికలు వచ్చిన వార్తపై స్పందించిన అధికారులు భూ కబ్జా పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వీఆర్వో జ్ఞానేంద్ర తెలిపారు వీరితో పాటు విఆర్ఓ మధు సర్వే శ్యామ్ పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్న వెంకటేశ్వరునికి కల్యాణం

వడమాలపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త:



అప్పలాయగుంట అభయహస్తంతో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి కల్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం అయిన శ్రవణం రోజున ప్రతి నెల స్వామివారికి కల్యాణం జరిపించడం ఆనవాయితీ. వేకువ జామున సుప్రభాత సేవలో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు తిరుప్పావై, నిత్య కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 11 గంటలకు ఉత్సవ మూర్తులను కల్యాణ మండపంలో కొలువుదీర్చారు. అర్చకులు తిప్పయచార్యులు అగ్నిహోమం, వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా టీటీడీ లాంఛనాలతో స్వామివారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, షరాబు రవీంద్ర, వేద పండితులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య.



తిరుపతి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

దొడ్డాపురం వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 32వ వార్డు కార్పొరేటర్ శైలజ, అధికారులతో దొడ్డాపురం వీధిలోని ప్రభుత్వ పాఠశాలను కమిషనర్ పరిశీలించారు. మరుగుదొడ్లు మరమ్మత్తులు చేయించాలని, స్టేజి ఏర్పాటు చేయాలని, ప్రహరీగోడపై నెట్ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ మరమ్మతులు చేసేందుకు, అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రాజు, ఎం.ఈ.ఓ. బాలాజీ, ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్ప రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చింత చెట్టుకు పాలు

భాకరాపేట, డిసెంబర్ 23ప్రభాతవార్త:

చిన్న గొట్టిగల్లు పంచాయతీ లంకి పల్లి వారి పల్లి కి చెందిన సురేంద్ర నాయుడు పొలంలో ఉండే చింత చెట్టుకు పాలు కారుతున్నాయి. ఇది తెలిసిన గ్రామ ప్రజలు అక్కడికి చేరుకొని పూజలు చేస్తున్నారు.



# గూడూరు డివిజన్

## ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలన

సూళ్లూరుపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త



ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు ప్రారంభించారు సూళ్లూరుపేట లోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ తడ మండలం బీవీ పాలెం ఇరకం దీవిని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ హారిక, డాక్టర్ రమణ ప్రసాద్, ఏపీ టూరిజం అధికారులు, జిల్లా టూరిజం అధికారులు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మార్వో గోపీనాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణల నుంచి విముక్తి కల్పించండి

సూళ్లూరుపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త

సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని స్వాతంత్రపురంలో కొంతమంది ప్రభుత్వ స్థలాలను అక్రమంగా నిర్మించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఆ స్థలాలను కాపాడి విముక్తి కల్పించాలంటూ జనసేన పట్టణ అధ్యక్షుడు పొన్నా కాటయ్య తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయమై రాష్ట్ర హైకోర్టులో కూడా కేసు వేసి ఉన్నట్లు ఆయన తెలిపారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కాటయ్య విజ్ఞప్తి చేశారు. అలాగే రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఈ విషయంలో మౌనం వహించకుండా ప్రభుత్వ సొమ్మును కాపాడేందుకు కృషి చేయాలని కాటయ్య కోరారు.

## విద్యుత్ సమస్యలపై "కరెంటోళ్లు" జనబాట




తడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ శాఖ అధికారులు కరెంటోళ్ల జనబాట కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. మంగళవారం తడ మండలం కారూరు పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్లి గ్రామంలో గల విద్యుత్ సమస్యలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తడ మండల విద్యుత్ శాఖ ఏఈ మురళి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిపి కుటుంబానికి నేదురుమల్లి పరామర్శ

కోట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



కోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దాసరి అంజమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమేరకు మంగళవారం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మండల పరిధిలోని ఊనుగుంటపాళెం గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళిరించారు.ఆమె కోట మండలానికి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన వెంట సర్పంచ్ చెంగయ్య, దేవారెడ్డి నాగూర్ రెడ్డి ,కోటారెడ్డి, షనిల్ రెడ్డి ,రాష్ట్ర బిసి సెల్ సెక్రటరి ముంగమూరు సుబ్రమణ్యం,మహిళానాయకులు రేష్మ,నాగూరు యాదవ్,తదితరులు ఉన్నారు.

## శ్యామ్‌సుందరపురంలో చోరీ

కోట,డిసెంబర్ 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని శ్యామ్ సుందరపురం గ్రామానికి చెందిన హసిన ఇంట్లో చోరీ జరిగింది. ఆమేరకు భాదితరాలు తన ఇంటి వద్ద సోమవారం రాత్రి స్నానం చేయాడానికి వేళ్లింది. ఈ లోపాల ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు జోరబడి బిరువాలో ఉన్న 3సవర్లు బంగారు. 40 వేల రూపాలయల నగదును ఆపహరించి కేళ్లారని కోట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం పిర్యాదు చేసింది. పిర్యాదు మేరకు ఎస్.ఐ,పవన్ కుమార్ సంఘటన స్థలానికి వేళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త



గూడూరు రెండో పట్టణంలో ఏర్పాటై ఉన్న వివిఎస్‌ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పూర్తి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం స్ఫూర్తి సేవాసమితి సేవా కార్యక్రమాల్లో భాగంగా వీరారెడ్డిపల్లి, సాయిరాం చారిటబుల్ ట్రస్ట్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం, శివాలయం ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు సుమారు 200 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు డి.దామోదర్ రాజు మాట్లాడుతూ పూర్తి సేవా సమితిని 2014లో స్థాపించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్. బాలకృష్ణం రాజు, వి.పురుషోత్తం రాజు, ఎం లక్ష్మణ్ నారాయణరాజు, ఎం. నరసరాజు, కే. సుధాకరరాజు, కే.మోహన్ రాజు, డి. సుబ్రహ్మణ్యం రాజు, పాణి రాజు, సుబ్బరాయులు రాజు, నారాయణ రాజు, వినయ్ రాజు, సురేంద్ర రాజు, నారాయణ రాజు, హరే రామరాజు, రమణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటోళ్ల జనబాట ప్రారంభం



కోట,డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. అందులో భాగంగా కోట మండలం చెందోడు సబ్ స్టేషన్‌లో ఈ కార్యక్రమాన్ని ఎడి చిన్నియ్య ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది వ్యవసాయ విద్యుత్తు లైన్లును పరిశీలించి కిందకు వేలాడే తీగలను పరిశీలించి తీగలను సరిచేయడం, వాలిపోయిన విద్యుత్ స్తంబాలను మార్చుడం,అవసరమైన చోట్ల ట్రాన్స్‌పార్మర్లు దిమ్మెల ఎత్తును పెంచడం, లోవోల్టేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఇ అనంతరావు,చెందోడు ఎఇ హిమబిందు,లైన్‌మెన్ కరీమూల్లా, ఉద్యోగులు, చిరంజీవి, శివ, అశోక్, ఆరిఫ్, వెంకటేశ్వర్లు, మార్టిన్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి శోభామనికి ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు

తిరుపతి విద్య,డిసెంబర్ 23 ప్రభాత వార్త



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జై కిసాన్ ఫౌండేషన్ వారు ఆయా రంగాలలో ఉత్తమ అవార్డులను అందించారు పశు వైద్య రంగంలో డాక్టర్ బి శోభామణి విస్తరణ సంచాలకులు పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి వారికి ఉత్తమ శాస్త్రవేత్త అవార్డును అందించారు. 2025 వ సంవత్సరానికి గాను అనంతపురంలో జై కిసాన్ ఫౌండేషన్ వారు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 8వ జై కిసాన్ ఫౌండేషన్ పుష్కరాలు నిర్వహించారు.ఈ రైతు దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి శోభామణి విస్తరణ సంచాలకులు పశు వైద్య విశ్వవిద్యాలయం తిరుపతి పశు వైద్య రంగంలో చేసినటువంటి అశేషమైన కృషికి గాను జై కిసాన్ ఫౌండేషన్ వారు ఉత్తమ శాస్త్రవేత్త అవార్డును అందించి ఘనంగా సత్కరించారు.

## ఆధునిక సాంకేతిక పద్ధతులు పాటించండి

### డిసిసిబి ఛైర్మన్, అమాస రాజశేఖర్ రెడ్డి

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :

రాష్ట్రీయ సేవా సమితి (రాస్), తిరుపతి మరియు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి వారు సంయుక్తంగా తిరుపతి అన్నమయ్య మార్గ్ ఉన్న రాస్ సేవా నిలయంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.సి..సి.బి. ఛైర్మన్, అమాస రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకుంటూ అధిక దిగుబడులు పొందాలని సూచించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.వెంకటరత్నం వ్యవసాయమే గాకుండా అనుబంధ రంగాలపై రైతులు శ్రద్ధ చూపి సమగ్ర వ్యవసాయ విధానాలు పాటించినప్పుడే రైతులు నష్ట పోకుండా సుస్థిరమైన ఆదాయం పొందడానికి వీలవుతుందని తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ ఉపాధి మరియు జీవనోపాధి మిషన్" బిల్లు గురించి, కె.వి.కె. కార్యక్రమాల గురించి వివరిస్తూ, రబీ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు మరియు నూతన వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించారు. పశు వైద్య శాస్త్రవేత్త డా.అనూష చలికాలంలో పశువులు మరియు కోళ్ళలో వచ్చే జబ్బులు మరియు వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళం, పులిచెర్ల, రొంపిచర్ల, కె.వి.బి.పురం, రేణిగుంట, పిచ్చాటూరు, రామచంద్రాపురం మండలాలకు చెందిన రైతులు, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు నాగరాజు,బాలాజీ రెడ్డి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.